# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 5, మే 2024 | 8 పేజీలు




## పోలింగ్ ప్రక్రియలో సెక్టార్ అధికారులదే ప్రముఖ పాత్ర

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



4లో...

# అంతుచిక్కని ఓటర్ల నాడి




**భువనగిరి, ప్రభాతవార్త :** పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దిగా వలసల పరంపర భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కొనసాగుతూనే ఉంది. పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి పలువురు ఒక పార్టీ నుంచి మరొక పార్టీలోకి జంప్ జలానీలు కొనసాగుతున్నాయి. ఆయా పార్టీల్లో నేతలపై వ్యతిరేకతతో కొందరు పార్టీ నాయకులు కండువాలు మార్చేస్తున్నారు. కాగా .. వలస పోతున్న నేతల వెంట ఓట్ల బదిలీ జరిగేనా అన్న సందిగ్ధత ఆయా పార్టీల అభ్యర్థుల్లో నెలకొంది. ఇటీవల కొన్ని పార్టీల కీలక నేతలు మరో పార్టీలోకి చేరి కండువాలు మార్చేశారు. మారిన నేతలతో తమకు లాభం కలిసివస్తుందా ? ఉన్న వారితో ఏమైనా వైరుధ్యం ఏర్పడి కొంప ముంచే వాతావరణం ఏమైనా జరుగుతుందా అనే కోణంలో ఆయా పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు తన అనుంగ నేతలతో ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఉమ్మడి జిల్లాలో ఒక పార్టీ నుంచి మరొక పార్టీలోకి భారీగా వలసలు జరిగాయి. ప్రస్తుతం జరుగుతూనే ఉన్నాయి.

- అయోమయంలో అభ్యర్థులు
- ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి భారీగా వలసలు
- వలస నేతల బలమెంతా ...?
- వారి ద్వారా వచ్చే ఓట్లు ఎన్ని..?

వివరాలు 2లో..

# కస్టమ్ మిల్లింగ్ రైస్‌లో రేషన్ బియ్యం..?



**శాలిగౌరారం ప్రభాతవార్త:** పేదల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని సన్నగా మార్చి ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయించడం తలనొప్పిగా మారడంతో అక్రమార్కులు కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. కొందరు మిల్లర్లు రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కష్టం మిల్లింగ్ రైస్‌లో కలిపేస్తున్నారని ఆరోపణ, ఇదంతా కొంతమంది రేషన్ డీలర్ల సహకారం పౌరసరఫరాల శాఖ నిర్లక్ష్యంతో పేదల బియ్యంతో అక్రమార్కులు కోట్ల రూపాయలు గడిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 4,64,000 రేషన్ కార్డులు ఉండగా ప్రతినెల సుమారు 6785 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ అవుతుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసే బియ్యాన్ని కొందరు దళారులు గ్రామాల్లో ప్రజల నుండి రూ.8 నుండి రూ.10 వరకు కొనుగోలు చేస్తున్నారు. వీటిని ఒక ప్రదేశంలో డంపు చేసి రాత్రి వేళలో ఆటోలు ట్రాలీల ద్వారా మిల్లులకు తరలించి రూ.12 నుండి రూ.15 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం.

- రేషన్ దందాకు కొత్త మార్గం ఎంచుకున్న మిల్లర్లు
- పేదల నుంచి కొనుగోలు చేసి తమ మిల్లుల లేబుళ్ల బస్తాల్లో నింపి
- లారీకి రెండు లక్షల అదనపు రాబడి అని అంచనా
- పేదల బియ్యం పక్కదారి పడుతున్న పట్టని అధికారులు
- అధికారులకు తెలవకుండా బియ్యం దందా జరుగుతుందా అని ప్రజల ఆరోపణ

2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి షురూ

- కొనసాగుతున్న నామినేషన్ల దాఖలు
- అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్, బీఆర్ఎస్
- ఖరారు కానీ బీజెపి అభ్యర్థి
- ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో అధికారులు



**ప్రభాతవార్త, సూర్యాపేట:** నల్లగొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ఈ నెల 27న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో వివిధ పార్టీలు అభ్యర్థులను ప్రకటించే పనిలో నిమగ్నమయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న ఖరారు. కావడంతో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలతో తీన్మార్ మల్లన్న సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగు రాకేష్ రెడ్డి పేరును ఖారురు చేశారు. ఇంతకు ముందు రాకేష్ రెడ్డి బీజెపిలో పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వరంగల్‌కు చెందిన రాకేష్ రెడ్డి త్వరలో నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. బీజెపి మాత్రం నేటికీ అభ్యర్థిని ప్రకటించలేదు. గెలుపు గుర్రాలను రంగంలోకి దింపేందుకు బీజెపి అదిష్టానము కసరత్తు చేస్తుంది. అభ్యర్థి పేరును ఖరారు చేస్తారని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.

2వ పేజీలో...

# అంతుచిక్కని ఓటర్ల నాడి

మొదటి పేజీ తరువాయి

పార్టీ మారిన నాయకుల బలమెంతా ..? పార్టీల మారిన వారు చెపితే పడే ఓట్ల శాతం ఎంత ... అనే అనుమానాలు బలంగా అభ్యర్థులను వెంటాడుతున్నాయి. స్థానికంగా మండలాలు,గ్రామాలు పట్టణాలలో వారికి ఉన్న బలమెంతా అనే కోణాల్లో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు దృష్టి సారించి పూడికలు, తీసివేతల్లో నిమగ్నమయ్యారు. స్థానిక నేతలు తమ వైపు రావడంతో ఆయా ప్రాంతాల్లో అప్పటి వరకు వారిని ఓటర్లు, ఇప్పుడు వారు మారిన పార్టీకి ఓటు వేస్తారా ..? లేదా అన్న ఆందోళనలో అభ్యర్థులను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం ప్రధాన పార్టీల అభ్యర్థులు పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దిగా ప్రచారాన్ని వేగం పెంచారు. ఏ పార్టీ మీటింగ్ పెట్టినా జనాలు తండోపతండాలుగా సభలకు వస్తూనే ఉన్నారు. ఈ పరిస్థితిలో ఓటర్ల నాడి అంతుచిక్కగా అభ్యర్థుల్లో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఎవరికి వారు తామే గెలుస్తామని బహిరంగంగా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారే తప్ప లోలోపల తీవ్ర ఆందోళనలో కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా ఇటీవల కొత్తగా చేరిన నేతలు ప్రస్తుతం ఆయా పార్టీలలో ఉన్న నాయకుల, కార్యకర్తలతో సఖ్యతగా మెదలలేకపోతున్నారు. ఫలితంగా కండువాలు మార్చి తప్పు చేశామన్న భావనతో కొంతమంది నాయకులు అంతర్మదనంలో కొట్టుమిట్టాడుతున్నట్లు సమాచారం. ఎంత ఊహించుకుని గత దశాబ్దకాలంగా కొనసాగిన పార్టీలను వదిలి ఇటీవల కండువాలు మార్చితే తాము చేరిన పార్టీలో తగిన ప్రాధాన్యత, గుర్తింపు లభించడం లేదంటూ జిల్లాలో ఇటీవల ఒక పార్టీ నుంచి మరొక పార్టీలోకి చేరిన కీలక నేత పేరు వెల్లడించడానికి నిరాకరించిన నాయకుడే తమ ఆవేదనను, తన గోడును ప్రభాతవార్తతో వాపోయారు. ఇదే పరిస్థితి ఇటీవల చేరిన కొంతమందినాయకులలో నెలకొన్నట్లు సమాచారం. దీంతో వివిధ పార్టీల నుంచి కండువాలు మార్చి తమ పార్టీలో చేరితే తమకు మరింత బలం కలిసివస్తుందని భావించిన అభ్యర్థులు సైతం చేరిన వారితో బలం కలిసి వస్తుందా, ఉన్న ఓటు బ్యాంకు బలాన్ని క్షేత్రస్థాయిలో తగ్గించే ప్రయత్నాలు ఏమైనా జరుగుతున్నాయా అనే కోణంలో ఆరా దీసే ప్రయత్నంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు నిమగ్నమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి షురూ

మొదటి పేజీ తరువాయి

పలువురు రాష్ట్ర నాయకులు టికెట్ కోసం పోటీ పడుతుండడంతో పార్టీ అధిష్టానము అన్ని కోణాలలో ఆలోచించి నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటివరకు నిర్వహించిన నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల నియోజవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందుతూ వచ్చింది. ఈ సారి కూడా గట్టి అభ్యర్థిని రంగంలో నిలిపారు. 2021లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిన తీన్మార్ మల్లన్న నామినేషన్ దాఖలు చేసి ప్రచారానిక శ్రీకారం చుడుతున్నారు. ఈ సారి గెలుపొందాలని వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. మూడు జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎక్కువగా ఉండటంతో సర్వశక్తులు వడ్డీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించే దిశగా కాంగ్రెస్ పావులు కదుపుతుంది. ఈ నెల 9న నామినేషన్ల దాఖలను తుది గుడువు ఈ నెల 13న నామినేషన్లు ఉపసంహరణ జరగనుంది. ఆ తర్వాత ప్రచారము మరింత ముమ్మరం చేయనున్నారు. ఇది ఇలా ఉండగా నల్లగొండ జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 1,89,089 మంది ఉండగా, వరంగల్ జిల్లాలో 1,49,200 మంది ఓటర్లు ఉన్నారు, ఖమ్మం జిల్లాలో 1,23,497 మంది ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. 2021లో జరిగిన హెల్త్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి రాజేశ్వర్ రెడ్డి, ఇండిపెండెంట్‌గా తీన్మార్ మల్లన్న, తెలంగాణ జన సమితి నుండి ప్రొఫెసర్ కోదండరాం, కాంగ్రెస్ నుండి రాములు నాయక్, బీజెపి నుండి ప్రేమేందర్ రెడ్డి పోటీ చేవారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో బీఆర్ఎసన అభ్యర్థి రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. వరుసగా మూడు పర్యాయాలు బీఆర్ఎసన అభ్యర్థి గెలుపొందగా ఈ సారి కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో గెలుపొందేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. ఇది ఇలా ఉండగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికారులు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం తదితర అంశాలపై దృష్టి సారించారు. సూర్యాపేట జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఒకవైపు లోక్‌సభ ఎన్నికల ప్రచారం, మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి కొనసాగుతుంది. వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఎన్నికల మూడులో ఉండిపోయారు.

## కస్టమ్ మిల్టింగ్ రైస్‌లో రేషన్ బియ్యం??

మొదటి పేజీ తరువాయి

కొంతమంది రేషన్ డీలర్లు సైతం షాపులోనే లబ్ధిదారుల నుండి రూ.6 నుండి రూ.10 వరకు కొనుగోలు చేసి మిల్లర్లకు రూ.12 నుండి రూ.15 వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లాలో సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) అందించే జాబితాలో దాదాపు 100 మిల్లులు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా కొన్ని మిల్లులు యాజమాన్యాలు రేషన్ బియ్యాన్ని అనుమానం రాకుండా పాలిషింగ్ చేసి కస్టమ్ మిల్లింగ్ రైసు(సీఎంఆర్)లలో కలిపి ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తద్వారా లక్షల రూపాయలు అర్జిస్తున్నారు. ఒక లారీలో 580 బస్తాలు పడతాయి అంటే 290 క్వింటాలు ఉంటాయి. ఒక్కో బస్తాలో సగం మిల్లర్ బియ్యం సగం రేషన్ బియ్యం కలిపి తమ మిల్లు లేబుళ్ళ ఉన్న బస్తాలు నింపుతున్నట్లు తెలుస్తుంది. అయితే ఒక్కసారి బియ్యం కస్టం మిల్లింగ్ కింద సమర్పిస్తే 145 క్వింటాల రేషన్ బియ్యం ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా రేషన్ బియ్యాన్ని నూకగా చేసి ఇతర రాష్ట్రాల్లో రూ.22 కిలో చొప్పున అమ్ముతున్నారు అని అంచనా.

### అడపాదడపా దాడులు

బియ్యం అక్రమ నిలువులపై సివిల్ సివిల్ సప్లై పోలీస్ అధికారులు అడపా దాడులు చేస్తుంటారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమ అడ్డాలపై దాడులు నిర్వహించడం హడావుడి చేయడం మినహా ఏ అధికారి కూడా దందాను పూర్తిగా నిర్వరించే ప్రయత్నం చేసినట్లు కనింపించడం లేదు. ఇక పోలీసులు అక్రమంగా రవాణా చేసిన రేషన్ బియ్యం పట్టుకున్న, మిల్లర్లు, రాజకీయ నాయకులు ఒత్తిళ్లతో కేసులు నమోదు చేయకుండా వదిలేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

### బస్తా మారితే ఎలా!

రేషన్ బియ్యాన్ని మిల్లులు తమ మిల్లు లేబులతో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లేదా సివిల్ సప్లై కార్పొరేషన్‌కు అందిస్తాయి. వీటిని ఎమ్ఎల్ఎస్ పాయింట్స్ నుండి రేషన్ డీలర్లకు ప్రతినెల సరఫరా చేస్తారు. బియ్యం గోనె సంచుల్లో సరఫరా చేస్తారు. అయితే అక్రమ దారులు రేషన్ బియ్యాన్ని గోనె సంచుల నుండి తెల్ల బస్తాలకు మార్చి రవాణా చేస్తున్నారు. బస్తా మరుతే అవి రేషన్ బియ్యం అని పూర్తిగా నిర్ధారించలేమి సివిల్ సప్లై అధికారులు చెప్తున్నారు. అయితే వారిచ్చే స్టేట్మెంట్ల ఆధారంగానే నిర్ధారిస్తామని చెప్పడం జరుగుతుంది. అంతా బహిరంగంగానే జరుగుతున్న చర్యలు తీసుకునే వారు కరువయ్యారు. డీఎస్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కస్టం మిల్లింగ్ రైస్ అనేది నేరుగా ఫుడ్ కార్పొరేషన్‌కి వెళ్లడం జరుగుతుంది. అది కూడా అన్ని దశలో టెక్నికల్ అనాలసిస్ సిబ్బందితో చేసిన తర్వాతే బియ్యం వస్తుంది. అదేవిధంగా విజిలెన్స్ టీంతో చెకింగ్‌లు ప్రతి దశలో ప్రతిసారి జరిగిన తర్వాతనే బియ్యం వస్తాయి. కాబట్టి కస్టం మిల్లింగ్ రైసులో రేషన్ బియ్యం కలవడం అనేది ఏ దశలో కూడా జరగదు అని తెలిపారు.

## హెలీప్యాడ్ స్థల పరిశీలన



**చౌటుప్పల్, మే 4 ప్రభాతవార్త :** చౌటుప్పల్‌లో ఈ నెల 6న తంగడపల్లిలోని స్టేడియంలో నిర్వహించే బిజెపి బహిరంగ సభకు బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి.నడ్డా హాజరు కానున్నారని బిజెపి ఎంపీ అభ్యర్ది బూర నర్సయ్యగౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం స్టేడియంలో హెలీప్యాడ్ స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో బహిరంగ సభ వివరాలను వెల్లడించారు. బహిరంగ సభకు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా తరలి వచ్చేలా పార్టీ శ్రేనులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దూడల భిక్షం, మల్లేశం, జంగయ్య, సత్తయ్య తదితరులున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కనిపించని దావత్‌లు



**చండూరు రూరల్, 4మే, ప్రభాతవార్త:**

చండూరు మండలంలోని ప్రజలు ఎన్నికలంటేనే సుక్కో ముక్క పార్టీల కార్యకర్తలకు ఉదయం టిఫిన్, మద్యాహ్నం భోజనం, నైట్ దావత్‌లు ఉండేది. ఇప్పుడు భిన్నంగా ఎలాంటి దావతులు లేవు అని కార్యకర్తలు వివిద సంఘాల ప్రజలు ,రాజకీయ నాయకులు ,కుల సంఘాల మీటింగులు పెట్టి మీ సంఘానికి మేము గెలిస్తే గుళ్ల,గోపురాలు, ఫంక్షన్‌హాల్స్ కట్టిస్తామని చేప్పేది. ఇప్పుడు పార్టీలు మారే నాయకులు ,కార్యకర్తలకు గత బై ఎలక్షన్‌లో లక్షల్లో డబ్బులు వెచ్చించారు. ఇప్పుడు ఎవరు ఏ పార్టీ మారినా అలాంటివేవి లేకుండా రాజకీయ నాయకులు అధికార పార్టీకి వచ్చి పనులు చేసుకోవాలని చెబుతున్నారు. ఎన్నికలంటేనే ప్రజలు నాయకులు, కార్యకర్తలు డబ్బులు వస్తాయనే అశతో ఎదురు చూస్తున్నారు. ఎన్నికల్లో అలాంటివేమీ లేకుండా ఉంటున్నాయని ప్రజలు నాయకులు అనుకుంటున్నారు.

## ఘనంగా కాపుగంటి నరేష్ జన్మదిన వేడుకలు



**కట్టంగూర్, మే 4 ,ప్రభాతవార్త :** మండలకేంద్రానికి చెందిన దివంగత నేత కాపుగంటి సోమన్న తనయుడు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాపుగంటి నరేష్ జన్మదిన వేడుకలను శనివారం మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని పిఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరి కాపుగంటి నరేష్ చేతులమీదుగా కేక్ కట్ చేయించి తినిపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మాజీ ఎంపిటిసి గట్టిగొర్ల సత్తయ్య,కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివ,మాజీ మార్కెట్ డైరెక్టర్ మర్రి రాజరత్నం,గౌడ సంఘం అధ్యక్షులు కొంపల్లి యాదయ్యౌడ్,నిమ్మల సత్యనారాయణ, బుచ్చల వెంకన్న, రెడ్డిపల్లి వీరస్వామి,గుండు పరమేష్, ముక్కాముల శేఖర్, బొడ్డుపల్లి సైదులు,కొంపెల్లి లక్ష్మయ్య, చెరుకు సైదులు, ముత్యాల లింగం,కాపుగుంటి గోపి, పొడిచేటి శ్రీకాంత్,గోశిక అంజన్‌కుమార్, ఊట్కూరు శ్రీను,గాదగోని వెంకన్నగౌడ్, గుండు శేఖర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారు ఆనంద్, కాంగ్రెస్ నాయకులు కానుగు శ్రీను, అయితగోని సైదులు, తండు నాగయ్య,మైనం అంబేద్కర్,మేడి విజయ్,మేడి రమేష్.మద్దెల గణేష్, పామనగుండ్ల నవీన్. ఎరుకల సైదులు,గూనల్ లింగయ్యపాల్గొన్నారు.

## హోం ఓటింగ్‌ను పరిశీలించిన చండూరు ఆర్డీవో



**మునుగోడు, 4మే, ప్రభాతవార్త:**

వృధ్ధులకోసం ఏర్పాటు చేసిన హోం ఓటింగ్‌ను చండూరు ఆర్డీవో , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.సుబ్రమణ్యం పరిశీలించారు. శనివారం మండలంలోని మునుగోడు నియోజకవర్గం భువనగిరి పార్లమెంట్ పరిధిలోని 134 పోలీంగ్ స్టేషన్ కచలాపురం గ్రామంలో వృధ్ధులకు ఏర్పాటు చేసిన హోం ఓటింగ్‌ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. వృధ్ధులకు ఏర్పాటు చేసిన హోం ఓటింగ్ సదుపాయాన్ని అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట పివో మానయన, ఆర్ఐ నాగరాజు,బూతన లెవెల్ అధికారులు ఉన్నారు.

# మూడో సారి మోడీ ప్రధాని కావడం ఖాయం




**చౌటుప్పల్, మే 4 ప్రభాతవార్త**

దేశంలో నరేంద్ర మోడీ మూడో సారి ప్రధాని కావడం ఖాయమని బిజెపి మధ్యప్రదేశ్ ఇంచార్జి మురళీధర్‌రావు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిలో శనివారం బిజెవైఎం యువ సమే ్మళనం నిర్వహించారు. సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన మురళీధర్‌రావు మాట్లాడుతూ ప్రపంచంలో భారత దేశాన్ని మోడీ విశ్వ గురువుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మోడీ గ్యారంటీ పేరిట పది హామీలను దేశ ప్రజలకు ఇచ్చారన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 55 శాతం పన్ను ప్రభుత్వంకు చెల్లించాలన్న మూర్ఖపు హామీ తీసుకువస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అరవై ఏళ్ల పాలనలను దేశానికి చేసింది శున్యమన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్, రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కన్వీనర్ కొప్పు బాషా, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్‌రెడ్డి, అధికార ప్రతినిధి సతీష్, పవన్‌రెడ్డి, పట్నం కపిల్, దిండు భాస్కర్, మణికంఠ, కుమారస్వామి, సదానందం, పబ్బు వంశీ, చింతకింది కిషోర్ తదితరులున్నారు.

## గాంధీ గ్లోబల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**చౌటుప్పల్, మే 4 ప్రభాతవార్త** వేసవిలో ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్‌లో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు రోజు రోజుకు పెరుతున్న దృష్ట్యా చలివేంద్రంను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ సంస్థ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి, మండల అద్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, అడ్వైజర్ కెవిపి.కృష్ణారావు, కోశాధికారి పోలోజు శ్రీలత, ప్రదాన కార్యదర్శి ఉజ్జిని మంజుల తదితరులున్నారు.

## చేతిరాత మెలకువలపై విద్యార్థులకు శిక్షణ



**చిట్యాల రూరల్, మే 4, ప్రభాతవార్త:** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని గుండ్రాంపల్లి గ్రంథాలయం మరియు సమాచార కేంద్రంలో గత తొమ్మిది రోజులు గా నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం చేతిరాత శిక్షకులు గూడూరు మహేందర్‌రెడ్డి విద్యార్థు లకు లూసిడా ఆంగ్ల చేతి రాతపై మెలకువలు నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి చేతిరాతతో పరీక్షల సమయంలో ఎక్కువ మార్కులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ అనుముల శ్రీనివాస్ ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రంథపాలకుడు గోపగోని శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గుర్తుతెలియని మహిళ మృతి



**మునగాల ప్రభాతవార్త:** వడదెబ్బకు గుర్తుతెలియని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వెంకట రాంపురం గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడ్వాయి గ్రామానికి చెందిన దాచేపల్లి జానయ్య వ్యవసాయ భూమిలో సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఎవరో గుర్తు తెలియని, మతిస్థిమితం లేని మహిళ యొక్క మృతదేహం అందాజ 45 నుంచి 50 సంవత్సరాలు ఉన్నట్లు తెలిపారు. ఆమె గత కొన్ని రోజుల నుండి మతిస్థిమితం కోల్పోయి అక్కడ తిరుగుతన్నదని అక్కడ ఉన్న స్థానికులు ద్వారా తెలిసింది. ఎండ తీవ్రత తట్టుకోలేకనే చనిపోయి ఉండవచ్చని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.అంజిరెడ్డి తెలిపారు.

## కేతేపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో కంప్యూటర్ సామాగ్రి దొంగతనం




**కేతేపల్లి, మే4, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలం విద్యాశాఖ కార్యాలయంలో జెడ్పిహెచ్ఎస్ కేతేపల్లి ఆవరణలో వేసవి కాలం కావడంతో పాఠశాలలో సెలవులు కావడం కార్యాలయం నిర్వహణ సమయం తరువాత ఎప్పుడు దొంగలు పడినారో తెలియదు శనివారం ఉదయం 11.40 ని.లకు సమయంలో కార్యాలయ సిబ్బంది వెళ్ళి చూడగా తాళం తాళం పగులగొట్టి కంప్యూటర్ సామాగ్రి, 3 మానిటర్స్, 6 ఇన్వెటర్ బ్యాట్రీస్ ఎత్తుకెళ్ళినట్లు గురించారు. ఇట్టి విషయంపై తమద్వారా పరిశీలన జరిపి ఈ సంఘటనకు పాల్పడిన వారిని గుర్తించి పట్టుకొని వాటిని తిరిగి పొందుటకు తమ చర్యల ద్వారా సహాయ సహకారాలు అందించాలని, ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి కోరారు.

## ఇంట్లో చోరీ

**మఠంపల్లి మే 3 ప్రభాతవార్త**



మండలంలోని గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్న వెచ్చ చంద్రశేఖర్ ఇంటిలో దొంగలు పడి 12 తులాల బంగారం దొంగిలించిన సంఘటన శనివారం వెలుగులో కి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం వెచ్చ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు గత నాలుగు రోజులక్రితం ప్రకాశం జిల్లాలో వారి బంధువుల ఇంటికి వ ్యకి ్త గత పనుల నిమిత్తం వెళ్లారు. ఇదే అదనుగా భావించిన దొంగలు ఇంట్లోనే కిరాణం షాప్ ఉండటంతో వెనుక భాగం నుండి ఇంటిలోకి జొరబడి బీరువా తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 12 తులాల బంగారం చోరీకి గురైనట్లు గర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా క్లూస్ టీం వచ్చి వేలి ముద్రలను సేకరించి కేసు దర్యా ప్తు చేస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రధాన రహదారిపై ఉన్న పలు దుకాణాలలో దొంగతనాలు జరుగుతుండటంతో వ్యాపారులు అందోళన చెందుతున్నారు. కొం తకాలం క్రితమే సిసి కెమెరాల కోసం వ్యాపారస్తుల నుండి నగదు సేకరించారు. అయినా అవి పనిచేయక పోవడంతో చోరీలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు దొరకడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ప్రధాన కూడలిలో సిసి కెమెరాలు వెంటనే పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**చౌటుప్పల్, మే 4 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ సమీపంలో గల వెస్టీరియా వెంచర్ పక్కన అనుమానాస్థప స్థితిలో మృతి చెందిన మహిళా మృతదేహం లభ్యమైనట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు. గత నాలుగు, ఐదు రోజుల క్రితం మృతి చెందినట్లుగా ఆనవాళ్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆస ్పత్రిలోని మార్చురీకి తరలించినట్లు ఆయన తెలిపారు. మహిళ వివరాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జైలు శిక్ష

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

శనివారం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆలేరు జడ్జి సుమలత ముందు ట్రాఫిక్ పోలీస్ వారు డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుపడిన వారిని ప్రవేశపెట్టగా 33 మంది వాహనదారులకు కేవలం రూ.2వేలు చొప్పున జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఎక్కువ ఆల్కహాల్ వచ్చిన 21 మందికి ఒకరోజు జైలు శిక్ష, రూ.2వేలు జరిమానా, ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష, రూ.2వేలు జరిమానా విధించారని తెలిపారు

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి.. మరో యువతికి గాయాలు

**మిర్యాలగూడ, మే 4 ప్రభాతవార్త**



విద్యుత్‌షాక్‌తో ఓ మహిళ మృతి చెందగా ..అమె బంధువు ఓ యువతి తీవ్రంగా గాయపడిన సంఘటన మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్‌లో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక సుందర్‌నగర్‌లో నివాసముంటున్న గుంజ చిన్నదుర్గారావు, వెంకమ్మ(46) దంపతులు నివాస ముంటున్నారు. ఈ క్రమంలో వెంకమ్మ దుస్తులు అరేస్తుండగా ఇనుపదండానికి కరెంట్ సరఫరా జరిగి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. అక్కడే ఉన్నటువంటి రమాదేవి అమెను రక్షించేందుకు వెళ్లి తీవ్రంగా గాయపడగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఏరియా అసుపత్రికి తరలించారు. చిన్నదుర్గారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**హుజూర్‌నగర్‌టౌన్ మే 3 ప్రభాతవార్త**



ఎలుకల మందు తాగి ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్‌లో శనివారం చోటు చేసుకుంది. హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మేకపోతుల మణికంఠ (17) హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు హెచ్ఈసి గ్రూప్ చదువుతూ మార్చిలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాశాడు. ఇటీవల వెలువరించిన ఇంటర్ ఫలితాలలో ఇంటర్ పరీక్షలో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఈనెల 29న బాధతో ఎలుకల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు అదేరోజు హుజూర్‌నగర్ ప్రభుత్వ హాస ్పటల్‌కు చికిత్స కోసం తీసుకు వెళ్లి అక్కడ నుండి మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రశాంతి హాస ్పటల్‌కు తరలించారు. అలాగే తిరిగి మెరుగైన చికిత్స కోసం మణికంఠను హైద్రాబాద్‌లోని నిమ్స్ హాస ్పటల్‌కు తీసుకు వెళ్లి చికిత్స చేస్తుండగా ఆరోగ్యం వికటించి శనివారం తెల్లవారుజామున చనిపోయారని బంధువులు తెలిపారని అన్నారు. మృతుని బాబాయ్ మేకపోతుల సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దరా ్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అనధికారిక వెంచర్లలో వెలసిన జెండాల తొలగింపు







క్రయవిక్రయాలు జరిపొద్దంటూ బోర్డుల ఏర్పాటు

డెవలప్మెంట్ నిలిపివేయాల్సిందేనంటూ నోటీసులు

అధికారులపై తప్పని రాజకీయ ఒత్తిళ్లు

ఉన్నతాధికారుల ఆదేశాలే శిరోధార్యం మంటున్న స్థానిక అధికారులు

**గుండాల ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఫామ్ లాండ్స్ ముసుగులో నిర్వహిస్తున్న అనధికారిక వెంచర్లపై ఉక్కు పాదం మోపాలంటూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల మేరకు శనివారం స్థానిక పంచాయతీ అధికారులు జెండాలను తొలగించారు. సదరు వెంచర్ నిర్వహణలో ఎటువంటి అభివృద్ధి పనులు డెవలప్మెంట్ పేరుతో నిర్వహించొద్దని, ఏకంగా మరిపడిగ గ్రామపంచాయతీ కార్యదర్శి వెంచర్ నిర్వాహకులకు నోటీసుల ప్రతులను ఇవ్వడంతోపాటు సదరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మండల అభివృద్ధి శాఖ, తహసిల్దార్ కార్యాలయాల వద్ద సదరు నోటీసులు అతికించే ప్రయత్నంలో స్థానిక పంచాయతీ అధికారులు నిమగ్నమయ్యారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు అనధికారిక వెంచర్ల పేరుతో అమాయక ప్రజలకు కుచ్చు టోపీ పెట్టడంతో పాటు తరచు వెంచర్లలో ఏర్పాటు చేసిన రోడ్లను ధ్వంసం చేయడంతో పాటు వెంచర్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన బోర్డులను తిప్పేసిన వైనంపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు వెంచర్ నిర్వాహకులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ అయినట్లు సమాచారం. పామ్ లాండ్స్ ముసుగులో అనధికారిక వెంచర్లు నిర్వహించడంతో పాటు పూర్తి నిబంధనలను తుంగలో తొక్కుతూ తొలత సదరు వెంచర్ భూములను గుంటలుగా పట్టాలు మార్పిడి చేసుకుంటూనే కొద్ది రోజుల్లోనే అవే భూములను వ్యవసాయేతర భూములుగా తహసిల్దార్ కార్యాలయాల్లో నాలా కన్వర్షన్ చేసుకుంటున్నారు. సదరు నాలా కన్వర్షన్ పేపర్లను చూపి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేసే అధికారులను మచ్చిక చేసుకొని వెంచర్ నిర్వహణకు ఎటువంటి అనుమతులు పొందకుండానే రియాల్డర్లు ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి కొడుతూ తమ వ్యాపారాన్ని దర్జాగా నిర్వహిస్తున్న వైనంపై జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపే పనుల్లో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. కాగా జిల్లా ఉన్నతాధికారుల నుంచి వెంచర్ల నిర్వహించే నిర్వాహకులు అనుమతులు పొందితే తప్ప రిజిస్ట్రేషన్లు జరపొద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సైతం సదరు నిబంధనలను తుంగలో తొక్కుతున్నట్లు శుక్రవారం క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన డివిజన్ పంచాయతీ అధికారికి తేట తెల్లంకావడంతో వాస్తవ వివరాలతో కూడిన నివేదికను సోమవారం జిల్లా కలెక్టర్‌కు అందించే పనిలో ఉన్నట్లు సమాచారం. అనధికారిక వెంచర్ల నిర్వహించే రియాల్టర్లు సదర్ వెంచర్ నిర్వహణపై చర్యలు తీసుకోకుండా సంబంధిత అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు తీసుకొస్తున్న వాటిని అధిగమిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్న అక్రమ వెంచర్ల నిర్వాహకులపై కొరడా జల్పించేందుకు అధికారులు కసరత్తు ముమ్మరం చేస్తున్నారు.

# పోలింగ్ ప్రక్రియలో సెక్టార్ అధికారులదే ప్రముఖ పాత్ర

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే





**భువనగిరి ప్రభాతవార్త:** పోలింగ్ ప్రక్రియలో సెక్టార్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని, పోలింగ్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే సెక్టార్ ఆఫీసర్లకు సూచించారు. శనివారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన సెక్టార్ ఆఫీసర్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని సెక్టార్ ఆఫీసర్లు విధులు, బాధ్యతలపై విపులంగా వివరించారు. పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు త్రాగునీరు, లైటింగ్, ఫ్యాన్స్, టాయ్లెట్స్, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, వీల్ చైర్స్, సరైన విద్యుత్ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న లోటుపాట్లను పరిధిలోనికి తీసుకురావాలని, వెబ్కాస్టింగ్ లేఅవుట్ ప్రకారం సెట్ చేయాలని, ఓటు గోప్యతను కాపాడాలన్నారు. పోలింగ్ కేంద్రంలో గుంపులుగా ఉండకుండా చూడాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ల సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగాలని సూచించారు. ఈవీఎం యంత్రాలను అమర్చే కమీషనింగ్‌పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉదయమే చేరుకొని మీ రూట్లకు సంబంధించిన ప్రీసైడింగ్ ఆఫీసర్లతో కలిసి మెటీరియల్ పొందాలని, మధ్యాహ్నంలోగా మీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు వాహనాలలో చేరుకునేలా మీ కార్యాచరణ ఉండాలని, తద్వారా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సెటప్ పకడ్బందీగా చేసుకునేందుకు చాలా అవకాశం ఉంటుందని తెలిపారు. పోలింగ్ రోజు ఉదయమే 5:30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభమయ్యేలా, పోలింగ్ ఏజెంట్లు సకాలంలో హాజరయ్యేలా ముందే ఏర్పాటు చేసుకోవాలని, ఓటరు టర్నవుట్ పక్కాగా నమోదు చేయాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలు తెలియచేయాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరి, ఫామ్ 17-సి చాలా ముఖ్యమని, అలాగే ఫామ్ 17-ఏలో సంతకాలు, ఓటరు టర్నవుట్, మిషన్‌లో ఉన్న ఓట్లు ఒకే విధంగా టాలీ కావాలని సూచించారు. మీకు కేటాయించిన వాహనంలో జిపిఎస్ అమర్చడం జరుగుతుందని, మీ వెంట ఉండే ఎక్స్ట్రా రిజర్వు ఈవీఎం యంత్రాలను జాగ్రత్తగా పర్యవేక్షించాలని, పోలింగ్ రోజుకు 72 గంటల ముందు నిర్వహించాల్సిన పనులను జాగ్రత్తగా చేయాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఫిర్యాదులను పరిశీలించాలని తెలిపారు. మీ సెక్టారుకు సంబంధించిన ఈవీఎం యంత్రాల ఇంజనీర్లు, తహసిల్దారు, పోలీస్ ఎస్‌హెచ్‌ఓల ఫోన్ నెంబర్లు దగ్గర ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి పాల్గొనగా జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి, హరినాథ రెడ్డి, పవర్ పాయింట్ ప్రజేంటేన్ ద్వారా, ఈవీఎం యంత్రాలను అమర్చడంపై అవగాహన కలిగించారు.

# విధుల నిర్వహణకు నాణ్యమైన శిక్షణ ఇవ్వాలి



## శిక్షణకు హాజరుకాని సిబ్బందికి షోకాజు నోటీసులు జారీ

**ప్రభాతవార్త సూర్యాపేట:** లోకసభ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కై ఫెసిలిటేషన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. శనివారం స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు, ఉద్యోగులు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికై ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకై పిఓ, ఏపీఓలకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఆయా నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఈ నెల 3 నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు 275 మంది ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఎన్నికల శిక్షణా తరగతులకు హాజరుకాని సిబ్బందికి చివరి అవకాశంగా ఈ నెల 7న ఉదయం 10 గంటలకు సూర్యాపేటలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణకు హాజరు కావాలని లేని పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో ఏర్పాటుచేసిన సౌక ర్యాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు, శ్యామ్ సుందర్ రెడ్డి,కృష్ణయ్య మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా ప్రకటనలపై ప్రత్యేక నిఘా: జిల్లా ఎస్పి చందనా దీప్తి

**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియావళిని సకద్బందీగా అమలు చేయడంలో భాగంగా సోషల్ మీడియాలలో పెట్టే వివిధ పోస్ట్ల పైన నిరంతరం సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షిస్తున్నమని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైన సామాజిక మాధ్యమాల్లో వాట్స్ అప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్, మొదలగు వాటిని వేదికగా చేసుకుని సంబంధిత రాజకీయ పార్టీలపై వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు, విద్వేష పూరితమైన పోస్టులు, ద్వేషపూరిత ప్రసంగా లు, మత, కులాల సరంగా రెచ్చ గొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో తప్పుడు పోస్టులను పెడితే తగిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో బాగంగాపై నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రకారం సెక్షన్స్ 188, 505(2) ఆఫ్ ఐపిసి మరియు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 123 మరియు ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలాజీ యాక్ట్ 2000 సంబంధిత సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.



# యాదగిరీషుని సేవలో దేవసేన ఐఏఎస్



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహాస్వామి వారిని శనివారం ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ కమీషనర్ దేవసేన ఐఏఎస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధి కారి భాస్కర రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అదేవిధంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి భాస్కర్‌రావు శ్రీస్వామి ప్రసాదాన్ని అందజేశారు.

# ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్తన ప్రత్యేక పూజలు

**-పూల మాలలు, ప్రసాద దాత ఆరుట్ల వేణుగోపాల్ వనజ దంపతులు**

**-శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభం**

**-మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం**

*రాజాపేట ప్రభాతవార్త:*





ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం రాజాపేట మండలంలో పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. ప్రతిష్టమూర్తులకు పూలమాలలు భక్తులకు ప్రసాదాన్ని ఆరుట్ల వేణుగోపాల్ వనజ పుణ్య దంపతులు అందజేశారు. రాజాపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో, రఘునాధపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమ ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండాల ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామివారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, నాల్ల శేఖర్, డాక్టర్ బోగా జ్ఞానేందర్, బిర్రు శ్రీనివాసులు, నంగునూరు రాజు, బిర్రు భాగ్యలక్ష్మి, భోగ లలిత, ఆడెపు శేఖర్, పెద్ది సంతోష్ కుమార్, రేపాక భాగ్యలక్ష్మి, భోగ లలిత, ఆడెపు శేఖర్, పెద్ది సంతోష్ కుమార్, రేపాక భాగ్యలక్ష్మి, బీరు భావన, చామకూర అరుణ, బిర్రు అమృత, జి.వినయ్‌కుమార్, పి.సాహిత్, రామ్‌చరణ్, భరత్ కుమార్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఆలయంలోని ప్రతిష్టా దేవత మూర్తులకు పూలమాలల అలంకరణ భక్తులకు ప్రసాదాన్ని దాత ఆరుట్ల వేణుగోపాల్ వనజ పుణ్య దంపతులు అందజేశారు. వారికి నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగేవ మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. నారీ శక్తి మహిళలు నగర సంకీర్తనలలో పాల్గొన్నారు. పిల్లలకి పాల్గొన్న భక్తులకి నాళ్ళ శేఖర్ పద్మ దంపతులు ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు.

# రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో మర్కుకు శ్రీ యతివర భావానంద భారతి స్వామివారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాధ గురుదేవుల ఆశీస్సులతో శ్రీ అదరాసు శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శ్రీ పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకుని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాధపురం భగవత్ సేవ సమాజం శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రియ భగవత్ భక్తులందరూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ సంకీర్తన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకాటి బాబురావు, సామల భాస్కర్, కటకం సంతోష్, బొద్దుల వెంకటేశ్, మాదూరి సునంద, చేన్న బాల సిద్ధులు, బెజగం ఆత్మలింగం, బింగి శివరాజ్, దుడుక బాలాజీ, సామల రమేష్, బల్ల నాగభూషణం, మహేశ్వరం చంద్రమౌళి, మద్ది లక్ష్మీనారాయణ, రేగొండ వెంకటేశం, చెట్లపల్లి శ్రీధర్, ఉప్పల రమేష్, కొండ సురేష్, బొడ్డు పాండరి, బిజ్జాల ఈశ్వర్, సామల గౌతమ్ కృష్ణ, బిజ్జాల నరసింహులు, బల్ల వివేక్, లోక శ్రీనివాస్, చిప్ప సుదర్శన్, కటకం శ్రీనివాస్, బొమ్మ వెంకటేశం, ఆడపు శివ, బూరల శ్రీనివాస్, లోక వెంకటేష్, వెంగల్ దాస్ నర్సింలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# వడదెబ్బతో గ్రామపంచాయతీ ఉద్యోగి మృతి

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*



వడదెబ్బతో గ్రామపంచాయతీ ఉద్యోగి మృతి చెందిన సంఘటన భువనగిరి మండలంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిల.. జమ్మపురం గ్రామానికి చెందిన మాదాసు సర్పరాజు(67) గ్రామపంచాయతీలో వాటర్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం విధులలో భాగంగా గ్రామంలో నీటి సరఫరా చేస్తుండగా వడ దెబ్బతో స్పృహ తప్పి పడిపోయాడు. గమనించిన గ్రామ సిబ్బంది, కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఇంటికి పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలో శనివారం గౌటే ఫౌండేసన్ ఆధ్వర్యంలో చింతల పులేందర్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు గౌటి లక్ష్మణ్ అందజేశారు. శనివారం కుటుంబాన్ని పరామర్శించి సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎర్రగోకుల జస్వంత్, గౌటే రాజు, వరిమడ్ల కనకయ్య, వరిమడ్ల ఆంజనేయులు, గౌటే కృష్ణ, ఎర్రగోకుల రాజు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, కాకర్ల ఉపేందర్, దార్ల నరేష్, వానరాశి కనకయ్య, వానరాశి నర్సింలు, చింతల ఉప్పలయ్య, చింతల రాజు పాల్గొన్నారు.

# బూర నర్సయ్యగౌడ్‌ను 2లక్షల మెజార్టీతో గెలుస్తారు -బీజేపీ

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

శనివారం యాదగిరి పట్టణంలోని స్థానిక మయూరి హోటల్‌లో యాదగిరిగుట్ట పట్టణ, మండల బీజేపీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఊట్కూరు అశోక్ పాల్గొన్నారు. వచ్చే లోక్‌సభ ఎలక్షన్ విషయంలో దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇదే బూర నర్సయ్య మీద గెలిచినటువంటి కోమటిరెడ్డి కేవలం 5వేల ఓట్లతో గెలుపొందారిన, కానీ కారు గుర్తు పోలినటువంటి రోడ్డు రోలర్ గుర్తుకు 25వేల ఓట్లు పోలైనాయని, అదృష్టవశాత్తు గెలిచినటువంటి కోమటిరెడ్డి నేడు ఒక నిస్వార్థ రాజకీయ నాయకుల మీద అలాంటి మాటలు మాట్లాడడం తగదన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డికి డిపాజిట్ కూడా రాదని, భువనగిరి పార్లమెంట్ మొత్తంలో అద్భుతంగా బీజేపీ ప్రచారం కొనసాగుతుందని, సుమారు రెండు లక్షల మెజార్టీతో గెలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జిల్లా భానుచందర్, పట్టణ ఉపాధ్యక్షులు బందరు మల్లేష్ గౌడ్, బోడ రాధ, భువనగిరి శ్యాంసుందర్ కర్రే శ్యామ్, దొమ్మా ప్రభాకర్ గోపాల ప్రవీణ్, గోద బుచ్చిబాబు, వాల్మీకి అజయ్, ఆకుల దేవేందర్, శివరాత్రి శ్రీశైలం, భీమగాని శ్రీకాంత్, వంగ శ్రీకాంత్, నల్ల వాసుదేవ రెడ్డి, బొజ్జ శివ, మార్గం వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి నుంచే ఓటు వేశారు

నేరేడుచర్లటౌన్ మే 4 (ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా హోం ఓటింగ్ నమోదు ప్రక్రియను ఎని నికల కమీషన్ ప్రారంభించింది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఫారం 12 డి ద్వారా 85ఏళ్ల వయసుపై బడిన వృద్ధులు, దివ్యాంగులు మొత్తం 232 మంది ఇంటి నుంచి ఓటు వేయడానికి పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపధ్యంలోఅధికారులు ఓటర్ల ఇంటికి వెళ్లి వారి సంతకాలు, వేలిముద్రలు సేకరించి ఇంట్లోనే రహస్యంగా ఓటు వేయించారు. నేరేడుచర్ల పట్టణంలోని గ్రంథాలయం వీధిలో గల దివ్యాంగుడు మానుకొండ ఆదికృష్ణారెడ్డి అసెంబ్లీ ఎని నికల్లో కూడా ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకోగా ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో శనివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచే తన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఓటుహక్కును వినియోగిం



చుకోవడానికి మాలాంటి దివ్యాంగులు,వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటి నుంచే ఓటు హక్ కును వేసే విధంగా ఎని నికల కమీషన్ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

హుజూర్ నగర్ వార్త

# శ్రీకంఠ మహేశ్వరునికి వైభవంగా జలాభిషేకములు

మేళ్ళచెరువు మే 4 (ప్రభాతవార్త



మండలంలోని వెల్లటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీకంఠ మహేశ్వరస్వామివారి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవ కార్య క్రమాల్లో భాగంగా 108 బిందెల నీటితో జలాభిషేకములు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, వివిధ సాంస్కృతిక కార్య క్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌడ సంఘ జాతీయ వ్యవస్థాపకులు, టిపిసిసి ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కె.ఎల్.ఎన్.ప్రసాద్‌ను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ కమిటీల సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పా ల్గొన్నారు.

# రజక కులస్థుల సమస్యల పరిష్కారానికి కృషి

**- రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

హుజూర్‌నగర్‌టౌన్ మే 3 (ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న రజకుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.తెలంగాణ రజక సంఘం జాతీయ కోఆర్డినేటర్ కొల్లూరు మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు శనివారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రితో చర్చించి అనంతరం వాటి పరిష్కారం కొరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రజక వృత్తిదారులు తమ దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేశంలో వెనుకబడిన కులాల, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిందికాంగ్రెస్ పార్టీయేనని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్తయ్య, దుగ్గి వర్మ, చిక్కుళ్ల లింగయ్య, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బుచ్చయ్య మృతి పట్ల సానుభూతి తెలిపిన

పెన్‌పహాడ్,4మే,(ప్రభాతవార్త:



మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు , ఉపాధిహామీ కూలీ మామిడి బుచ్చయ్య (58) ఉపాధిహామీ పనిలో భాగంగా వారం రోజుల క్రితం వడదెబ్బతో అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు.వారి కుమారుడు గురవయ్య, వారి కుటుంబ సభ్యులను శనివారం మాజీ మంత్రి ,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.పరామర్శించినవారిలో మండల ఎంపిపి నెమ్మాది భిక్షం,పిఏసిఎస్ చైర్మన్‌లు నాతాల జానకి రాంరెడ్డి, వెన్న సీతా రాంరెడ్డి, మాజీ సర్పంచ్ భైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్,పొదిల నాగార్జున మామిడి వెంకటయ్య,మల్లారెడ్డి, మామిడి పరంధాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు

మేళ్ళచెరువు మే 3 (ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, పల్లకీసేవలు, దైవనామస్మరణ భజనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు, గుడిసేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరిగిరినాథుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చ క్రవర్తుల వెం కట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ వాలీబాల్ పోటీలకు ఎంపికైన నరేష్ యాదవ్

మేళ్ళచెరువు మే 4 (ప్రభాతవార్త



మండలంలోని కందిబండ గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు నరేష్ యాదవ్ ప్రపంచ బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. తమిళనాడులోని నాగపట్నం లో జరిగిన దేశ స్థాయి పోటీలలో నాగరాజు యాదవ్ ప్రపంచ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికను సాధించారు. చైనాలో మే 28నుంచి జూన్ 5 వరకు జరుగు ప్రపంచ వాలీబాల్ పోటీలలో నరేష్ యాదవ్ పాల్గొంటారు. మేళ్లచెరువు మండలంలో చిన్న గ్రామం నుంచి ప్రపంచ స్థాయి బీచ్ వాలీబాల్ పోటీల కు ఎంపికైన నరేష్ యాదవ్‌ను మండలంలోని, అందరు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, గ్రా మ ప్రజలంతా నరేష్‌ను అభినందించి ఆశీర్వదించి హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ వాలీబాల్ పోటీలలో మంచి మెజార్టీతో గెలుపొంది భారత జట్టుకు గొప్ప స్థానం సంపాదించాలని పెద్దలంతా ఆశీర్వదించారు.

# సబ్ జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

భువనగిరి రూరల్ (ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మాధవి లత శనివారం భువనగిరి సబ్ జైలును సందర్శించారు. ఆ సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత భువనగిరి సబ్ జైలును సందర్శించి జైలులోని ఖైదీలతో ముఖాముఖి జరిపి అనంతరం ఖైదీలకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి జైలు అధికారికి తగు సూచనలు చేసారు. తదుపరి భువనగిరిలోని బాలసదన్‌ను సందర్శించి సదనులో ఉన్న బాలికల బాగోగులను విచారించి వసతి గృహములోని వసతుల లేమిని గుర్తించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ బండారు జయశ్రీ, డిసిపిఓ సైదులు, బాలసదన్, ఇన్చార్జి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మే 3 (ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా ఏకాదశి మహాయజ్ఞం





**కట్టంగూర్,మే 4 ,ప్రభాతవార్త**

లోక కళ్యాణం కోసం మండలకేంద్రంలోని స్థానిక లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో సంకల్పించిన వార్షిక లక్ష్మీనారాయణ స్వామి వారి మహాయజ్ఞ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. శనివారం ఆలయంలో 22వ ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి మూలవిరాట్‌తో పాటు ఉత్సవ విగ్రహాలు, శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహం, శివలింగాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆలయపూజారి శ్రీ రామడుగు శ్రీనివాసశర్మ, ఆయన తనయుడు, పంచాంగ కర్త రామడుగు అశ్విన్ కార్తీక్ శర్మ, కౌలక్ రోహిత్ శర్మల ఆధ్వర్యంలో యాగకృతువులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఈసందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ ఏకాదశి మహాయజ్ఞం విశిష్ట ఫలితాలను అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గుండు రూప, కోమటి సుశీల, సూరిశెట్టి స్రవంతి, లింగంపల్లి కల్పన , మీలా అంజలి పాల్గొన్నారు. సంతలో మజ్జిగ పంపిణీ.... ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ పూజారి శ్రీ రామడుగు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని కూరగాయల సంత వద్ద వేసవి తీవ్రత దృశ్య ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. గత ఏడాది సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా ఈ ఏడాది ప్రతి శనివారం మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త రామ్మూర్తి, సూరిశెట్టి వెంకటేశ్వర్లు, ఓరుగంటి రమేష్, కోమటి భాస్కర్, రెడ్డిపల్లి వీరస్వామి, కాపుగంటి నరేష్, పోడిచేటి శ్రీకాంత్, బండారు అరుణ్ గుప్తా, విశ్వనాధుల సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

## పల్లెవెలుగు బస్సు సౌకర్యం కల్పించాలి

***నడిగూడెం,మే04, ప్రభాతవార్త :***

మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నందున గ్రామీణ ప్రాంతాలకు సైతం పూర్తి స్థాయిలో పల్లెవెలుగు బస్సులను నడిపి మహిళలు, ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించాలని పలువురు మహిళలు కోరుతున్నారు. మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉండగా, ఏ ఒక్క గ్రామానికి కూడా పల్లెవెలుగు బస్సు నడపడం లేదని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మహాలక్ష్మి పథకానికి దూరం అవుతున్నామని మహిళలు వాపోతున్నారు. చార్జీలు చెల్లించి ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించాల్సి వస్తుంది. గ్రామీణ ప్రాంతాలకు సకాలంలో ప్రైవేటు వాహనాలు కూడా అందుబాటులో లేకపోవడంతో పలువురు మహిళలు కాలినడకన గమ్యస్థానానికి చేరుకోవాల్సి వస్తుంది. ఆర్టీసీకీ ఆదాయం రావడం లేదని, అధికారులు పల్లె వెలుగు బస్సులను నడపడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాలకు పల్లెవెలుగు బస్సులు నడిపి మహిళలు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకునేలా చూడాలని కోరుతున్నారు.

## సీపీయం నాయకుల సంతాపం

***నడిగూడెం,మే04, ప్రభాతవార్త :***

మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన సీపీయం సీనియర్ నాయకులు కొత్తపల్లి సామ్యేలు మృతిచెందడంతో శనివారం సీపీయం నాయకులు సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సామ్యేలు మృతి తీరని లోటు అని అన్నారు. పార్టీ పటిష్టతకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. మండల సీపీయం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ నాయకులు వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు, కొరట్ల శ్రీనివాస్, కాసాని కిషోర్, మల్లెల వెంకన్న, వీరబాబు, మోహన్‌రావు, తదితరులు సామ్యేలు మృతికి సంతాపం తెలిపారు.

## సకాలంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేయాలి

***నడిగూడెం,మే04, ప్రభాతవార్త :***

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం నాటికి పాఠ్యపుస్తకాలను సరఫరా చేయాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ సభ్యులు కోరుతున్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు సరఫరా చేయక పోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు, మూడు దఫాలుగా పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అంద జేస్తున్నారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు పాఠ్యపుస్తకాల సరఫరా కొనసాగుతుందని అన్నారు. దీంతో విద్యార్థులు పాఠ్యంశాలలో వెనుకపడి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుని సకాలంలో పాఠ్యపుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అంటున్నారు. అదేవిధంగా ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు కూడా సకాలంలో అందజేయాలని కోరుతున్నారు.

## టెట్ పరీక్షను వాయిదా వేయాలి

***నడిగూడెం,మే04, ప్రభాతవార్త :***

ఈ నెల 20 నుంచి జూన్ 02 వరకు టెట్ పరీక్ష నిర్వహించేందుకు విద్యాశాఖ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నెల 27న నల్గొండ, ఖమ్మం, వరంగల్, గ్రాడ్యువేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో టెట్ పరీక్షలను వాయిదా వేయాలని పలువురు నిరుద్యోగ యువకులు కోరుతున్నారు. ఇంగ్లీష్‌మీడియం, తెలుగు మీడియంలలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గత కొద్ది రోజులుగా యువకులు పరీక్షకు సిద్ధం అవుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొంత అంతరాయం కలగనున్నందున ప్రకటించిన షెడ్యూల్‌ను రీ షెడ్యూల్ చేసి మే 27 తరువాత నిర్వహించాలని కోరుతున్నారు.

## ఆర్ధిక సాయం అందజేత



**పెద్దవూర, మే 4 ప్రభాతవార్త:**

పెద్దవూర మండల కేంద్రానికి చెందిన కిలారి చెన్నకేశవులుకు గత రెండు సంవత్సరాల క్రితం పెరలాసిస్ రావడం జరిగింది. మందుల వాడకం వల్ల కొద్దికొద్దిగా నయం అవ్వడం జరిగింది. మళ్లీ 10రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రికి వెళ్లగా చిన్న మెదడులో రక్తం గడ్డ కట్టింది సర్జరికి రూ.10లక్షల దాక ఖర్చు అవుతుందని వైద్యులు తెలియజేయడంతో కార్ డ్రైవింగ్ చేసుకుంటూ జీవనం కొనసాగించే చెన్నకేశవులు గత 2 సంవత్సరాలుగా కుటుంబ పరిస్థితులు బాలేక ఇబ్బంది పడుతున్నారు. మళ్లీ ఇప్పుడు మళ్లీ 10లక్షల దాక అవుతుండటంతో మన హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సహాయం కోరడం జరిగింది. వారికి హైదరాబాద్‌లోని రీహబ్లీటేషన్ సెంటర్ వెళ్లి రూ.10వేల సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్వేష్, నరేష్, మణిదీప్, శివ, రిషి తదితరులు పాల్గొన్నారు.

## హోంఓటింగ్‌ను వినియోగించుకున్న ఓటర్లు



**నార్కట్‌పల్లి, మే 4 ప్రభాతవార్త :** ఎలక్షన్ కమిషన్ అమలు చేసిన హోం ఓటింగ్‌కు మంచి స్పందన లభించింది.ఎలక్షన్ కమిషన్ ఆదేశాల వేరకు నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ మండలానికి రెండు హోం ఓటింగ్ బృందాలను ఏర్పాటు చేయగా మండలంలోని 43 మంది ఓటర్లు (26 మంది వికాలంగులు, 17 మంది 85 సంవత్సరాలు పైబడిన వారు) ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవడానికి దరఖాస్తు చేసుకోగా రెండు బృందాల శుక్రవారం మరియు శనివారం ఆయా గ్రామాలకు వెళ్ళి దరఖాస్తుదారులు హోం ఓటింగ్‌ను వినియోగించుకునే ఏర్పాటు చేశారు.మొత్తం 43 మందిలో 41 మంది తమ ఓటును వినియోగించుకున్నారు.మిగతా ఇద్దరిలో ఒకరు మృతి చెందగా మరొకరు గ్రామంలో అందుబాటులో లేరని ఏఆర్ఓ తెలిపారు.

## లింగయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన చిరుమర్తి



**నార్కట్‌పల్లి, మే 4 ప్రభాతవార్త** మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన శిరబోయిన లింగయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సరోజనకు నివాళులర్పించిన నాగిళ్ల నరసింహ



**చండూరు, 4మే, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలోని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తెలుకుంట్ల శేఖర్ తల్లి అయిన తేలుకుంట్ల సరోజన ఇటీవల మరణించగా,ఆమె దశదిన కర్మను శనివారం నిర్వహించారు. చండూరు వాకింగ్ గ్రూప్ అధ్యక్షుడు డాక్టర్ నాగిళ్ల నరసింహ ఆధ్వర్యంలో సరోజన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బోయపల్లి హనుమంతు, బుచ్చాల ప్రవీణ్, మాదగోని శ్రీనివాసులు, మాదగోని ప్రతాప్, కేసాని కరుణాకర్‌రెడ్డి, హైమద్, చేనగాని శేఖర్, తాడిశెట్టి వెంకన్న, తాడిశెట్టి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్‌మాసంలో యాదగిరీషుని సన్నిధిలో భక్తులకు విశేష సేవలు

**-ఏప్రిల్ నెలలో శ్రీస్వామి వారి ఆదాయం రూ.15,64,05,949లు**

**-వివరాలు వెల్లడించిన ఈవో భాస్కర్‌రావు**

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో గల వేంచేసి ఉన్న శ్రీయాదగిరిలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం నందు ఏప్రిల్ మాసంలో భక్తులకు విశేష సేవలు అందించినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి భాస్కరరావు శనివారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి భక్తుల సౌకర్యార్థం భక్తులకు ప్రసాదములు కొనుటకు ఇబ్బందులు కలుగకుండా శివాలయం ముందు భాగంలో ప్రత్యేకంగా నూతన ప్రసాద టిక్కెట్లు కౌంటర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి టిక్కెట్ పొందిన భక్తులు గత కౌంటర్లలో ప్రసాదములు పొందుట వలన భక్తుల రద్దీ తక్కువ కాబడి త్వరితగతిన భక్తులు ప్రసాదాలు పొందేందుకు అవకాశం కలిగిందని, భక్తుల రద్దీ దృష్ట్యా ప్రతి శని, ఆదివారాలలో కొండపైన బస్టాండ్ వద్ద తాత్కాలికంగా అదనపు ప్రమాద కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం కొండపైన బస్టాండ్ నందు సమాచార కేంద్రం (హెల్ప్‌డెస్క్) ఏర్పాటు చేయడం జరిగిందని, వేసవికాలం సందర్భంగా భక్తుల సౌలభ్యం దృష్ట్యా కొండపైన బస్టాండ్ నందు దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, వేసవికాలం సందర్భంగా భక్తుల సౌలభ్యం దృష్ట్యా కొండపైన బస్టాండ్ నందు దాతల సమకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ దేవస్థానం నందు నిర్వహించే శ్రీస్వామి వారి నిత్యకైంకర్యాలు, ఆహ్లాదభరిత సంగీత కార్యక్రమాలు, భక్తులకు వినిపించుటకు గాను ప్రత్యేక దివ్యవాణి ఏర్పాటు చేసి, కొండపైన వివిధ ప్రాంతాలలో, ఘాట్ రోడ్డు వెంట మైకులను, స్పీకర్లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూకాంప్లెక్స్‌లోని క్యూలైన్‌లలో వాల్‌మోటింగ్ ఫ్యాన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, శ్రీస్వామి వారి దర్శనానంతరం భక్తులకు ఆహ్లాదభరిత వాతావరణం, భక్తిభావం పెంపొందించు విధంగా ప్రతి శుక్ర, శనివారాలలో సాయంకాలం 5 గంటల నుంచి 7 గంటల వరకు సంగీత సాహిత్య నృత్య




సభలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేయు భక్తుల సౌకర్యార్థం ఏప్రిల్ 2024 మాసం నందు సుమారు 396 బస్సుల ద్వారా 9825 ట్రిప్పులతో 8లక్షల మంది భక్తులకు కొండపైకి, కొండ కిందకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని, వీరిలో 70 శాతం మంది మహిళలు కాగా, 30 శాతం మంది పురుషులు ఉన్నారు.

### అనూహ్యంగా పెరిగిన ఆదాయం

ఏప్రిల్ మాసంలో యాదగిరిలక్ష్మీనరసింహాస్వామి వారి ఆదాయం అనూహ్యంగా పెరిగింది. ఇందుకు సంబంధించి దేవస్థాన కార్యనిర్వహణాధికారి భాస్కర్‌రావు తెలిపిన వివరాల ఈ విధంగా ఉన్నాయి ... బ్రేక్ దర్శనం ఆదాయం రూ.69,10,200, విఐపీ దర్శనం ఆదాయం రూ.96,50,650, ఆర్జిత సేవల ఆదాయం రూ.1,34,56,805 వ్రత మండపం ఆదాయం రూ.43,37,300 ప్రసాద విక్రయ ఆదాయం రూ.3,05,08,630 హుండీ ఆదాయం రూ.2,33,53,382 విచారణ శాఖ ఆదాయం రూ.24,37,718 ఇతర ఆదాయం రూ.5,58,51,264 మొత్తం రూ.15,64,05,949లు సమకూరినట్లు వెల్లడించారు.

## బాగా పనిచేసి పార్లమెంట్ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించండి

**కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ**





**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలోని ఉదయాదిత్య భవన్లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నియమించిన ఎన్నికల సూక్ష్మ పరీక్షలకుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్యవంశి హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల విధులు చాలా కీలకమని, ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలించాలని ఆయన సూచించారు. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునెందుకు పోలింగ్ కేంద్రంలో గుర్తుగా చూపించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ఎన్నికల సంఘం సవరించన పోలింగ్ సమయాలపై సైతం (ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు) అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ఏమైనా సందేహాలు, అనుమానాలు వచ్చినట్లయితే తన నెంబర్ 7337046757కి కాల్ చేయాలని తెలిపారు. ప్రతి సూక్ష్మ పరిశీలకులు బాగా పనిచేసి పార్లమెంట్ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పార్లమెంట్ ఎన్నికల శిక్షణ నోడల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, మాస్టర్ ట్రైనర్ డి.బాలు, తదితరులు హాజరయ్యారు.

# పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం మిషన్లు కేటాయింపు






**ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

**భువనగిరి ప్రభాతవార్త:** రెండవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సంబంధించి 2141 పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు. శనివారం కలెక్టరేటు కార్యాలయంలో జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలింగ్ కేంద్రాలకు రెండవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. 25 శాతం అదనంగా బాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా వివిప్యాట్లు కేటాయించడం జరిగిందన్నారు. మొత్తం 2141 పోలింగ్ కేంద్రాలకు 8023 బ్యాలెట్ యూనిట్లు, 2673 కంట్రోల్ యూనిట్లు, 2994 వివిప్యాట్లు కేటాయించి నట్లు తెలిపారరు. ఇబ్రహింపట్నం అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 343 పోలింగ్ కేంద్రాలకు 1287 బ్యాలెట్ యూనిట్లు, 428 కంట్రోల్ యూనిట్లు, 480 వివి ప్యాట్లు, మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 317 పోలింగ్ కేంద్రాలకు 1188 బ్యాలెట్ యూనిట్లు, 396 కంట్రోల్ యూనిట్లు, 443 వివి ప్యాట్లు, భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకు 963 బ్యాలెట్ యూనిట్లు, 321 కంట్రోల్ యూనిట్లు, 359 వివి ప్యాట్లు, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 311 పోలింగ్ కేంద్రాలకు 1164 బ్యాలెట్ యూనిట్లు, 388 కంట్రోల్ యూనిట్లు, 435 వివి ప్యాట్లు, తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 326 పోలింగ్ కేంద్రాలకు 1221 బ్యాలెట్ యూనిట్లు, 407 కంట్రోల్ యూనిట్లు, 456 వివిప్యాట్లు, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు 1158 బ్యాలెట్ యూనిట్లు, 386 కంట్రోల్ యూనిట్లు, 432 వివి ప్యాట్లు కేటాయించారు. జనగాం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 278 పోలింగ్ కేంద్రాలకు 1042 బ్యాలెట్ యూనిట్లు, 347 కంట్రోల్ యూనిట్లు, 389 వివిప్యాట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇబ్రహింపట్నం అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి ఇబ్రహింపట్నం మండలం ఖానాపూర్ గ్రామంలోని గురునానక్ ఇనిస్టిట్యూషన్ టెక్నికల్ క్యాంపస్, మునుగోడు అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి చండూరులోని డాన్ బాస్కో జూనియర్ కాలేజీలో, భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి అరోరా హయ్యర్ ఎడ్యుకేషన్ కాలేజీలో, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ గోదాములో, ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి ఆలేరు ఇండోర్ స్టేడియంలో, జనగాం అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి జనగాంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలులో ఈవీఎం స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో జరిగిన మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఈవీఎం యంత్రాలను సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగింది. ఇప్పుడు రెండవ ర్యాండమైజేషన్ ద్వారా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు, జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, భువనగిరి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఓ అమరేందర్, మునుగోడు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.సుబ్రహ్మణ్యం, నకిరేకల్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పూర్ణచందర్, తుంగతుర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి.ఎస్.లత, జనగాం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.కొమరయ్య, ఇబ్రహింపట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.అనంతరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, ఈడీఎం సాయి కుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పై నిఘా పెంచాలి

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావు**



**ప్రభాతవార్త సూర్యాపేట:** లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో ఎన్నికలపై వచ్చే పోస్టులను క్షుణంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. సోషల్ మీడియాలో నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన పోటీ చేసే అభ్యర్థులు విమర్శించే విదంగా పోస్టులు చేయరాదని అలా చేసినచో అట్టి గ్రూప్ అడ్మిన్ పై తగు చర్యలు తీసుకోబడతాయని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ద్వారా పోస్టులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియా ప్రచారం పై ముందస్తు అనుమతులు తీసుకోవాలని తెలిపారు. పెయిడ్ న్యూస్, పెయిడ్ ఆర్టికల్స్ ఎప్పటికప్పుడు గుర్తించి వ్యవయాన్ని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని సూచించారు. అదేవిదంగా జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని చెక్‌పోస్ట్‌లలో గట్టి నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బ్యాంకర్లు డిజిటల్ లావాదేవాలు అలాగే బ్యాంక్ లావాదేవీలు అలాగే పోస్టల్ శాఖ ద్వారా జరిగే లావాదేవీలపై గట్టి నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి టీములు మరింత ముమ్మర తనిఖీలు చేయాలని సూచించారు. తనిఖీలలో భాగంగా స్వాధీనం చేసుకున్న వాటికి రసీదు అందజేయాలని అలాగే బాధితులు ఇబ్బందులు పడకుండా ఆధారాలు చూపితే ఆందచేయాలని సూచించారు. జిల్లాలో 32 బృందాలు విధుల్లో ఉన్నారని, జిల్లా అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉందని ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నగదు రూ. 277.38 లక్షలు మద్యం 37369.21 లీటర్ల విలువ రూ. 149.16 లక్షలు, 46 వాహనాల విలువ రూ. 24.56 లక్షలు, బంగారం, ఇతర ఆభరణాల విలువ రూ. 121.43 లక్షలు ఇతర వస్తువుల విలువ రూ. 93.51 లక్షలు మొత్తం 666.04 లక్షలు ఉంటుదని కలెక్టరన తెలిపారు.

# వ్యవసాయ ఆధారిత పరిశ్రమల నిర్వహణపై అవగాహన

త్రిపురారం,4మే,ప్రభాతవార్త:

వ్యవసాయ రంగంలో నూతన ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకునేలా కృషి చేయాలని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనల్ అగ్రో కెమిస్ట్ ప్రసాద్ కోరారు.రాజేంద్ర నగర్ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, నిర్వహణపై విద్యార్థులకు , వాలంటీర్లకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం పొంది వాటి ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. అదేవిదంగా రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా విత్తనాల ,ఎరువుల ఎంపిక తదితర అంశాలపై వివరించారు. చిరు ధాన్యాల ఉత్పత్తులపై మహిళా రైతులకు అవగాహన కల్పించి వారి ఆర్థికాభివృద్ధికి



దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ అధికారులు డాక్టర్ సుమాలిని, రంజిత, ప్రశాంత్, వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా హోం ఓటింగ్ కార్యక్రమం

త్రిపురారం,4మే,ప్రభాతవార్త:

ఓటర్లైన ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల కమీషన్ నిర్థేశించిన మార్గ దర్శకాల మేరకు ప్రయోగాత్మకంగా చేపట్టిన హోం ఓటింగ్ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది. అందులోభాగంగా శనివారం మండలంలోని 12 రూట్లలో సంబందిత అధికారుల బృందం 85 ఏళ్ల పైబడినవారితో పాటు పూర్తిగా వికలాంగులైనవారి ఓటును వారి ఇంటివద్దకే వచ్చి బ్యాలెట్ పేపర్ ద్వారా వినియోగించుకునేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని ఆయా కేటగిరిలో గుర్తించిన 49మంది ఈ నెల 8 వరకు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పివో,ఏపివో,



సూక్ష్మ పరిశీలకుడు, వీడియోగ్రాపర్; రూట్ ఆఫీసర్, పోలీస్, బిఎల్ఓ తదితరులతో కూడిన అధికారుల బృందం పని చేస్తున్నట్లు తెలిపారు.

## మిర్యాలగూడ వార్త



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

త్రిపురారం,4మే,ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ఆలంపల్లి మల్లయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి దహనసంస్కారాల నిమిత్తం రూ.5వేలు ఆర్థిఖ సహాయం చేశారు. ఆయన వెంట పడిశేల శేఖర్ ,తదితరులు ఉన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

### - మంత్రి ఉత్తమ్, ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి వినతి

హుజూర్‌నగర్‌టౌన్ మే 3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలందిస్తున్న ఆర్ఎంపి, పిఎంపిల సమస్యలు పరిష్కరించాలని ఆర్ఎంపి, పిఎంపిల సూర్యాపేట జిల్లా ఉపాధ్య క్షులు ఎస్‌కె.మనూ ్ర్ అలీ అన్నారు. హుజూర్‌నగర్ పర్యటనలో ఉన్న భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ కా ంగ్రెస్ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిలని శనివారం కలిసి ఆర్ఎంపి, పిఎంపిల సమస్యలపై వినతిపత్రం అందించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో గత 50 సంవత్సరాలనుంచి 50వేల మందికిపైగా ఆర్ఎంపి, పిఎంపిలు రాత్రనక, పగలనక మారుమూల అటవీ ప్రాంతాలలో, తండాలలో, వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సేవలందిస్తున్నారని అన్నారు. ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులు రాష్ట్రవ్యాప్తంగా సహకరించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే



అభ్యర్థుల విజయానికి దోహదపడ్డారని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులపై టిఎస్ఎంసి, డిఎం అండ్ హెచ్‌వోకు చెందిన టాస్ ్కఫోర్స్ అధికారులు విచ్చలవిడిగా దాడులు చేస్తూ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను మూసి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎంపి, పిఎంపిలకు ఉపాధి లేకుండా చేస్తున్న చర్యలను నిరోధించాలని వారికి విజ్ఞప్తి చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

నాగారం, మే 4, ప్రభాతవార్త:

నాగారం మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు వెబ్ కాస్టింగ్ జిల్లా అధికారి డిపిఓ సురేష్ అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలలో మరియు నాగారం బంగ్లా పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గ్రామాలలో మంచినీటి సమస్య రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైన పైపులైన్లు పాడైతే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. నార్మల్ పోలింగన కేంద్రాలు వద్ద ఒక సీసీ కెమెరా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఇంచార్జ్ ఎంపీడీవో ధారా శ్రీనివాస్ పంచాయతీ సెక్రెటరీ శోభన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చిన్నారుల సేవా దృక్పథం

### -ట్రాఫిక్ పోలీసులకు చల్లని పానియాలు అందజేత

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే4,ప్రభాతవార్త

ప్రజల రక్షణ కోసం మండుటెండలో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు నలుగురు చిన్నారులు చల్లని పానియాలు అందజేసి ఆదర్శం గా నిలిచారు. చిన్నారులు వీరంటి భవజ్ఞ, వీరంటి రిషి, జిన్నారెడ్డి ప్రశంస, జిన్నారెడ్డి అద్వైతలు తమ తల్లిదండ్రులు ఖర్చుల కోసం ఇచ్చిన డబ్బులను కిడ్డిబ్యాంకులో దాచుకొని శనివారం ఆ డబ్బులతో ఎర్రని ఎండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు వాటర్‌బాటిల్స్, ఓఆర్ఎస్, మజ్జిక ప్యాకెట్లు అందజేశారు.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మైసూర్‌పులి టిప్పు సుల్తాన్ పుస్తకావిష్కరణ

పాల్వంచ రూరల్, మే 4 - ప్రభాతవార్త:

నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్‌జేకే అహ్మద్ ఆధ్వర్యంలో మైసూర్ పులి టిప్పు సుల్తాన్ పుస్తకాన్ని ఆవిస్కరించారు. శనివారం టిప్పు సుల్తాన్ 225వ వర్ధంతి సందర్భంగా ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహ్మద్ రచించిన టైగర్ ఆఫన మైసూర్ టిప్పు సుల్తాన్ పుస్తకాన్ని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆవిష్కరించారు. నేతాజీ యువజన సంఘం సేవలను అభినందించారు. మహనీయుల జీవిత చరిత్రలను పుస్తక ఆవిష్కరణల రూపంలో ప్రజలలో తీసుకొచ్చి వారి ధైర్య సాహసాలు స్మరింపజేయడం గొప్ప విసయం అని అన్నారు. ఉత్తర భారతాన్ని హస్తాగతం చేసుకున్న ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు, దక్షిణ భారతాన్ని ఆక్రమించుకోవడానికి కుట్రలు, కుయుక్తులు పన్నుతున్న సందర్భంగా సామ్రాజ్యవాద శక్తుల రాజ్య విస్తరణ కాంక్షను బహిర్గతం చేస్తూ స్వదేశీయులను ఏకం కమ్మని పిలుపునిచ్చిన దార్శనీకుడు టిప్పు సుల్తాన్ అన్నారు. ఈకార్యక్రమంలో రషీద్, ఎండి మంజూర్, సయ్యద్ అక్బర్, జిల్లేపల్లి స్టాలిన్, భద్రం, సాంబయ్య, కొమరాజు విజయ్, ఒలపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు

కురవి,మే4,ప్రభాతవార్త

మండలకేంద్రంలో శనివారం విద్యుత్ భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డిఈ విజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ ప్రమాధాలు జరుగకుండా ఎప్పటికప్పుడు విద్యుత్‌తో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని వృదాచేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. మండల విద్యుత్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వడగళ్ల వాన.. ఈదురు గాలులతో నష్టపోయిన ఆదివాసీలు

పాల్వంచ రూరల్, మే 4 - ప్రభాతవార్త:

వడగళ్ల వాన, ఈదురు గాలుల వల్ల ఆదివాసీలు నష్టపోయారని, వారిని ఆదుకోవాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ అనుబంధం ఇఫ్టూ జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సాయంత్రం కురిసిన వర్షంతో సీతారాంపురం గ్రామాన్ని సందర్శించి ఆదివాసీ పేలను కలిసి వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నార

